# ఒథెల్లో



## విలియం షేక్స్పియర్



ప్రజాశక్తి బుక్‌హౌస్

# ఒథెల్లో

## విలియం షేక్స్‌పియర్

తెలుగు

## లక్ష్మీకాంత మోహన్

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి*

*కళ్యాణమండపం దగ్గర, హైదరాబాద్-20. ఫోన్ : 040 -27660013*

90615

ప్రజాశక్తి ప్రచురణ సంఖ్య : 1291

ప్రజాశక్తి ప్రథమ ముద్రణ : జూలై, 2013

వెల : ₹. 80

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్ : 27608107

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

# ఈ నాటకంలోని పాత్రలు

వెనిస్ డ్యూకు
బ్రాబన్షియో– సెనెట్ సభ్యుడు; డెస్‌డెమోనా తండ్రి
ఇతర సెనెట్ సభ్యులు
గ్రాషియానో– బ్రాబన్షియో సోదరుడు | చిన్న ప్రభువులు
లోడొవికో– బ్రాబన్షియో బంధువు | చిన్న ప్రభువులు
ఒథెల్లో– సిద్దీ
కేషియో– అతడి లెఫ్టినెంటు
ఇవాగో– ఒథెల్లో పతాకధారి, ఒక మోసగాడు
రోడరిగో– మోసపోయిన ఒక పెద్దమనిషి
మాంటేనో–రిటైరవుతూన్న సైప్రసు గవర్నరు
హాస్యగాడు–ఒథెల్లో నౌకరు
డెస్‌డెమోనా–బ్రాబన్షియో కుమార్తె; ఒథెల్లో భార్య
ఎమీలియా– ఇవాగోభార్య
బియాంకా– ఒక వేశ్య

ఇంకా--

నావికుడు, హర్కారు, దూత, అధికార్లు, పెద్దమనుష్యులు, వాయిద్యగాళ్లు, పరిచారకులు......

కథ జరిగే స్థలం : వెనిస్; సైప్రస్.

# మొదటి అంకం

## మొదటి రంగం: వెనిస్ నగరం : ఒక వీధి

**(రోడరిగో, ఇవాగోల ప్రవేశం)**

రోడరిగో: అహ c పోదూ మాలావు చెప్పొచ్చావూ. ఇక నాకెప్పుడూ అలాంటి మాటలు చెప్పమాక! నా డబ్బును నీ స్వంత డబ్బు అయినట్లు ఒక పక్కన వాడుకొంటూ మరొక పక్కన ఇలా చేస్తున్నావంటే నాకు చాలా బాధగా ఉంది.

ఇవాగో: అబ్బబ్బ ! నేను చెప్పేది కాస్త వినరేమండీ!? నేను అలాంటి విషయాన్ని గురించి అసలు కలలోనైనా ఎన్నడైనా అనుకొంటే నన్ను ఛీ అనండి.

రోడరిగో : వాడంటే నీకు సరిపడదని నువ్వు నాకిదివరకు చెప్పావు.

ఇవాగో: అదే అబద్ధమైతే నన్ను ఛీ అనండి. ఈ నగరంలోని ముఖ్యులు ముగ్గురు నన్ను వాడికి లెఫ్టినెంటుగా చెయ్యాలనే వుద్దేశ్యంతో, వాడేదో మహా మొనగాడైనట్లు, వంగి సలాములు కొట్టి దేబిరించారు. హాc. ఇటు చూడండి. నా విలువేమిటో నాకు తెలుసు. నేను అంతకంటే తక్కువ స్థానంలో వుండదగిన వాణ్ణేమీ కాదు. కాని, వాడు దర్పంతో దురాలోచనతో ఏమిటేమిటో గప్పాలు గొడుతూ వారికి సూటిగా సమాధానం ఇవ్వకుండా తప్పించుకొన్నాడు. ఇకను ఆఖరికి, నా తరపున పోయిన పెద్ద మనుషులకి నాస్తీ అని తేల్చాడు. “నాకు అవసరమైన

మనిషిని ఇదివరకే తీసుకొన్నా"నన్నాడు. ఎవడామనిషి? ఎటువంటి వాడు? వాడొట్టి అంటనాప. వాడిపేరు మైకేల్ కేషియో. ఫ్లారెన్సు నగరం వాడు. అందమైన పెళ్లాం వల్ల బొందలో పడిన బాపతు. వాడెన్నడూ యుద్ధరంగంలో ఒక్కదళాన్ని కూడా నడిపి ఏడ్చిన రకంగాదు. అసలు యుద్ధతంత్రమంటే ఏమిటో తెలిసిన మొఖంగాదు. పుస్తకాల్లో చదివిన చెత్తని వల్లించమంటే మాత్రం వల్లించగలడు. వాడి సైనిక జీవితమంతట్లోనూ వట్టి వాగుడు తప్పితే ఆచరణ అనేది శూన్యం. కాని, అలాంటి వాడిప్పుడు మొనగాడయ్యాడు. మరి నేనో? నా తడాఖా ఏమిటో వాడు రోడ్సులో, సైప్రసులో చూశాడు. అటువంటి నేను ఈ లెక్కలు గిలికే గుమాస్తాకింద తీసికట్టు. అలాంటి వాడు లెఫ్టినెంటుగా వుంటే నేనా నీగ్రో క్రింద పతాకధారిగా బతకాలి.

రోడరిగో: హుఁ. నేనైతే వాణ్ణెప్పుడో పొడిచి చంపేవాణ్ణి.

ఇవాగో: ఏబ్బే, ఆ చాకిరీ మనకు తప్పదండీ. మనమేం చెయ్యలేము అసలు ఉద్యోగమనేదే అటువంటిది. పలుకుబడి వున్న వాడూ, మీది వాళ్లకు ఇష్టుడైనవాడూ మాత్రమే పైకొస్తాడు. అంతేగాని సీనియారిటీ ప్రకారం ఎవడూ పైకిరాలేడు. ఇకను మీరే చెప్పండి నేనా నీగ్రోని ప్రేమించాల్సిన బాధ్యత నాకేమన్నా ఉందేమో.

రోడరిగో: అలాంటి పరిస్థితుల్లో నేనైతే వాడికింద పని చెయ్యనే చెయ్యను.

ఇవాగో: అయితే బాబూ కాస్త వినండి, నా అవసరం కోసరం నేను వాడికింద పని చేస్తున్నాను. మనమందరమూ అందలం ఎక్కలేం, అందలం ఎక్కే వారందరికీ మనం మనస్ఫూర్తిగా పని చేయలేం. వంగి సలాములు కొట్టే గులాములు చాలామంది గానుగటెద్దుల్లాగా ఇంత మేత కోసరం పని చేస్తారు. తీరా ముసలితనం వచ్చినప్పుడు మెడబట్టి బయటికి గెంటబడతారు. అలాంటి వాళ్ళను మీ ఇష్టమొచ్చినట్లు

దంచుకోండి! ఇకను వాళ్లల్లో ఇంకొక తరహా మనుషులున్నారు. వాళ్లు పైకి ఎంతో బాధ్యతగా చక్కగా పనిచేస్తున్నట్లు నాటకమాడతారు. తమ యజమానుల మూలకంగా బాగుపడతారు. ఇక తెగబలిసినాక, తిన మరిగిన కోడి ఇల్లెక్కి కూసిందన్నట్లు ప్రవర్తిస్తారు. ఇలాంటి బాపతుకి కొంత మంచీచెడూ అంటూ ఉంటుంది. నేను అదుగో అలాంటి వాళ్లల్లో ఒకణ్ణండీ. కనక నా పనేదో నేను చేసుకొంటున్నాగాని ఆ నీగ్రోగాడు ఏ గంగలో కలిస్తే నాకేంటి? దేవుడిమీద ప్రమాణం చేసి చెబుతున్నా; నేను ప్రేమతోనో, నా కర్తవ్యం నేను చెయ్యాలనే దాంతోనో వాడికింద పని చెయ్యడం లేదు; వూరికనే పైకిమాత్రం అలా అగుపిస్తూ నాపనేదో నేను చేసుకుంటున్నాను. పైకి మాత్రం నేను ఎంతో నమ్మకస్తుడిలాగా వున్నా, అదింకెంతో కాలం అలా చెయ్యను. తొందర్లోనే కుండబద్దలు కొట్టేస్తాను. నేను నేనుగాదు.

రోడరిగో: వాడి కోర్కె నెరవేరితే, కాకిముక్కుకి దొండపండు లాగా ఉంటుంది గదూ!

ఇవాగో: ఆవిడ తండ్రిని కేకబెట్టి పిలవండి. నిద్ర లెగ్గొట్టండి. అతడి వెంట పడండి అతడి సంతోషానికి చిచ్చుబెట్టండి. బజార్లో పెద్దగా అరవండి. అతడి చుట్టాపక్కాలను ఉసికొల్పండి. అతడు కడుపులో చల్ల కదలకుండా వున్నా అతడి కడుపులో చిచ్చుబెట్టండి.

రోడరిగో: ఇదుగో ఆమె తండ్రి ఇల్లు. బిగ్గరగా పిలుస్తాను.

ఇవాగో: వూఁ కానివ్వండి. పట్టణాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడెలా భయంకరంగా గావుకేకలు పెడతారో అలా గావుకేకలు పెట్టండి.

రోడరిగో: ఏమండోయ్, బ్రాబన్షియోగారూ! ఓ బ్రాబన్షియోగారూ!

ఇవాగో: లెగవండీ! ఏమండోయ్ బ్రాబన్షియోగారూ! దొంగలు! దొంగలు! దొంగలు! మీ ఇల్లు జాగ్రత్త, మీ అమ్మాయి జాగ్రత్త. మీ పెట్టే బేడా జాగ్రత్త! దొంగలు! దొంగలు!

(పైన కిటికీవద్దకు బ్రాబన్షియో ప్రవేశం)

బ్రాబన్షియో: ఏమిటయ్యా ఆ గగ్గోలూ? ఏమి జరిగిందేమి ఎక్కడా?

రోడరిగో: అయ్యా, మీ కుటుంబమంతా ఇంట్లోనే ఉన్నారా?

ఇవాగో: మీ తలుపులకి భద్రంగా గొళ్లాలు పెట్టే వున్నయ్యా?

బ్రాబన్షియో: ఏమిటి, ఎందుకయ్యా అలా అడుగుతున్నారూ?

ఇవాగో: భలేవారండీ బాబూ! మీ ఇంట్లో దొంగలు పడ్డారండీ! సిగ్గుసిగ్గు! తొందరగా బట్టలేసుకోండి! మీ గుండె బద్దలైపోయే సంగతది. మీ ఆయుష్షులో సగం కుంగిపోయింది. ఇప్పటికిప్పుడు, ఈ సమయాన, ఈ క్షణంలో ఒక నల్ల గొర్రెపొటేలు మీ తెల్ల ఆడగొర్రె మీద ఎక్కుతూంది. లేవండి, లేవండి! గురకలుబెట్టి నిద్రపోయే జనాన్ని గంటగొట్టి నిద్రలేపండి. లేకపోతే మిమ్మల్ని భూతంపట్టి పీకుతుంది. లేవండి బాబూ, లేవండి!

బ్రాబన్షియో: ఏమిటి, మీకేమన్నా మతిపోయిందా?

రోడరిగో: అయ్యా! నా గొంతుగుర్తు పట్టారా?

బ్రాబన్షియో: వుహూఁ. ఎవరు మీరు?

రోడరిగో: నేను రోడరిగోని.

బ్రాబన్షియో: అయితే నీ మాట నమ్మడానికే వీల్లేదు. నా ఇంటి చాలుకి రామాకమని ఇదివరకు నీకు చెప్పాను. నా బిడ్డ నీకెన్నడూ

దక్కదని నీకు దాపరికం లేకుండా చెప్పాను. ఇకను ఇన్ని చెప్పినా కూడా వెర్రెత్తి, తిని, తాగి, మత్తెక్కి, రొచ్చుగుంట అబద్ధాలాడి నా నిద్ర చెడగొట్టటానికి వచ్చావు.

రోడరిగో: అయ్యా, అయ్యా, అయ్యా!

బ్రాబన్షియో: కాని, నీకు ముందుకీ వెనక్కీ బుద్ధొచ్చేట్లు చెయ్యగల సత్తా నాదగ్గరుంది.

రోడరిగో: కాస్త నిదానించి తెలుసుకోండి బాబూ.

బ్రాబన్షియో: దొంగలని వాగుతున్నావేంటి? ఇది వెనిస్ నగరమనుకో నా ఇల్లు అద్వాన్నపు అడవిలో ఏమీ లేదు.

రోడరిగో: అయ్యా, నేను సదుద్దేశంతోనే ఇలా వచ్చానండీ.

ఇవాగో: అబ్బ, ఏం మనుషులండీ మీరూ. మీరు మీ కీడుగోరే వారిమాట తప్పితే మీ మేలుగోరే వారి మాట నమ్మరు. మేము మీ మేలుగోరి వచ్చాం గనక మమ్మల్ని మోసగాళ్లనుకొంటున్నారు. మీ కూతురి మీద ఆఫ్రికా గుర్రాన్నెక్కించుతున్నారు. ఇక మీ మనుమలూ గినుమలూ అంతా గుర్రాలే పుడతారు.

బ్రాబన్షియో: ఎవడ్రా నువ్వు లుచ్ఛాకోరు వెధవా?

ఇవాగో: నేనా? నేను మీ కూతురూ ఆ నీగ్రోగాడూ కలిసి లుచ్ఛాపని చేస్తున్నారని మీకు చెప్పడానికి వచ్చిన మనిషిని.

బ్రాబన్షియో: నువ్వు లుచ్ఛాకోరువురా.

ఇవాగో: మరి మీరు సెనెటర్లు.

బ్రాబన్షియో: ఇందుకు నువ్వు సంజాయిషీ ఇచ్చి తీరాలి. నిన్ను నేను బాగా ఎరుగుదును, రోడరిగో.

రోడరిగో: అయ్యా, నేను దేనికైనా సంజాయిషీ ఇవ్వగలను. ఇంత అర్ధరాత్రిపూట మీ కుమార్తె ఒక అలగా వెధవతో ఒక కులం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Othello**

* * *